Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | హైదరాబాద్ | ఆదివారం 16.06.2024

# DYNAMIC

## నీట్ పేపర్ లీక్‌లో బిహార్ ముఠా

తెలంగాణవీణ,జాతీయం




దేశంలో వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన 'నీట్– యూజీ ప్రవేశ పరీక్ష 2024'లో అక్రమాలు జరిగినట్లు వస్తున్న ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. బిహార్‌లో ఈ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు వార్తలొచ్చాయి. వీటిని కేంద్రం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) తోసిపుచ్చింది.పట్నా: దేశంలో వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన 'నీట్– యూజీ ప్రవేశ పరీక్ష 2024'లో అక్రమాలు జరిగినట్లు వస్తున్న ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. బిహార్‌లో ఈ పరీక్ష ప్రశ్నపత్రం లీకైనట్లు వార్తలొచ్చాయి. వీటిని కేంద్రం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) తోసిపుచ్చింది. అయితే, తాజాగా బిహార్ ఆర్థిక నేర విభాగం చేపట్టిన దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నీట్ పేపర్‌ను లీక్ చేసిన ముఠా.. రూ.30 లక్షల చొప్పున చాలామందికి అమ్మినట్లు బయటపడింది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై దర్యాప్తునకు బిహార్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటుచేసింది. ఇందులో భాగంగానే ఇప్పటివరకు 14 మందిని అరెస్టు చేశారు. వీరిలో బిహార్ ప్రభుత్వ విభాగంలో పనిచేసే ఓ జూనియర్ ఇంజినీర్ కూడా ఉన్నాడు. "మే 4వ తేదీన మాకు నీట్ ప్రశ్నపత్రం లభించింది. ఈ పేపర్ కోసం కొంతమంది అభ్యర్థుల నుంచి రూ.30లక్షల నుంచి రూ.32 లక్షల చొప్పున తీసుకున్నాం. ఆ తర్వాత వారిని సురక్షిత ప్రాంతానికి తీసుకెళ్లి ప్రశ్నపత్రం చూపించాం" అని మరో ఇద్దరు నిందితులు విచారణలో అంగీకరించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం దీనిపై విచారణ కొనసాగుతోంది. మొత్తం 13 మంది నీట్ అభ్యర్థులు ఈ పేపర్ లీక్‌లో భాగస్వాములైనట్లు అధికారులు గుర్తించారు. ఇందులో నలుగురిని ఇప్పటికే అరెస్టు చేయగా.. మరో 9 మందికి తాజాగా నోటీసులు జారీ చేశారు. సోమ, మంగళవారాల్లో విచారణకు హాజరుకావాలని ఆదేశించారు.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు స్పెషల్ గిఫ్ట్ ఇచ్చిన మేనల్లుడు సాయిధరమ్ తేజ్

తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

* పవన్‌కు స్టార్ వార్స్ అండ్ లెగో కిట్‌ను గిఫ్ట్‌గా ఇచ్చిన మెగా మేనల్లుడు
* పవన్‌లోని పిల్లాడికి ఈ బహుమతి అన్న సాయిధరమ్ తేజ్
* ఇటీవలే పవన్‌కు పెన్నుని బహుమతిగా ఇచ్చిన చిరంజీవి దంపతులు



ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు అభినందనల వెల్లువ కొనసాగుతోంది. ప్రత్యేకించి కుటుంబ సభ్యులు ఆయన్ను అభినందిస్తున్నారు. బహుమతులతో ముంచెత్తుతున్నారు. ఇటీవలే అన్నావదినలు మెగాస్టార్ చిరంజీవి, సురేఖ ప్రత్యేక పెన్నును బహుమతిగా అందజేశారు. తాజాగా డిప్యూటీ సీఎం మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ కూడా స్పెషల్ గిఫ్ట్‌ను అందజేశారు. 'స్టార్ వార్స్ అండ్ లెగో' కిట్‌ను బహుమతిగా అందజేశారు.

"స్టార్ వార్స్, లెగోలను నాకు పరిచయం చేసిన వ్యక్తి, నా ప్రియమైన జేడీ మాస్టర్ (స్టార్ వార్ కల్పిత పాత్ర), డిప్యూటీ సీఎంకు ఎట్టకేలకు ఒక బహుమతి ఇచ్చే అవకాశం నాకు వచ్చింది. చిన్ననాటి రోజులను గుర్తుచేసుకుంటూ ఆయనలోని పిల్లాడికి మేనల్లుడు ఇచ్చిన గిఫ్ట్ ఇది. ఫోర్స్ కూడా మాతోనే ఉంటారు" అని ఎక్స్‌లో సాయిధరమ్ తేజ్ రాసుకొచ్చాడు.

## ఈవీఎంలపై ఎలాన్ మస్క్ చేసిన వ్యాఖ్యల పట్ల రాహుల్ గాంధీ స్పందన

తెలంగాణవీణ,జాతీయం

* ఈవీఎంలను కొంతమేర హ్యాక్ చేసే అవకాశముందున్న ఎలాన్ మస్క్
* ఈవీఎంలను బహిష్కరించాలని పిలుపు
* భారత్ లోని ఈవీఎంలు బ్లాక్ బాక్స్ ల వంటివి అంటూ రాహుల్ ట్వీట్
* కనీసం వాటిని పరిశీలించేందుకు కూడా అనుమతించరని వెల్లడి

ఈవీఎంలను కొంతమేర హ్యాకింగ్ ఈవీఎంలను బహిష్కరించాలని చేసిన ట్వీట్ పై కాంగ్రెస్ అగ్రనేత భారత్ లో ఈవీఎంలు బ్లాక్ బాక్స్ పరిశీలించేందుకు కూడా ఎవరికీ ఇలాంటివి చూస్తుంటే పారదర్శకతపై తీవ్రస్థాయిలో రాహుల్ గాంధీ పేర్కొన్నారు. లోపించినప్పుడు ప్రజాస్వామ్యం అని ఆవేదన వ్యక్తం చేశారు. సాయంతో ఈవీఎంను హ్యాక్ చేసిన




చేసేందుకు అవకాశం ఉందని, వ్యాపార దిగ్గజం ఎలాన్ మస్క్ రాహుల్ గాంధీ స్పందించారు. ల వంటివని, కనీసం వాటిని అనుమతి ఇవ్వరని ఆరోపించారు. మన ఎన్నికల ప్రక్రియలో సందేహాలు కలుగుతున్నాయని వ్యవస్థల్లో జవాబుదారీతనం ఒక బూటకంగానే మిగిలిపోతుంది అంతేకాదు, మొబైల్ ఫోన్ ఆరోపణలపై ముంబయి ఎంపీ బావమరిది మీద కేసు నమోదైన వార్తా క్లిప్పింగ్ ను కూడా రాహుల్ తన ట్వీట్ కు జత చేశారు.

## ఐఏఎస్ అధికారి ఫైల్ పై సంతకం చేసేందుకు నిరాకరించిన మంత్రి నారాయణ

తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

* ఏపీలో కొలువుదీరిన కొత్తప్రభుత్వం
* నేడు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారాయణ
* శ్రీలక్ష్మి తీసుకువచ్చిన ఫైల్ ను తిప్పి పంపిన వైనం



సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి ప్రస్తుతం రాష్ట్ర అర్బన్ డెవలప్ మెంట్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా పొంగూరు నారాయణ నేడు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి ఓ ఫైల్ తీసుకుని మంత్రి నారాయణ చాంబర్ కు వెళ్లారు. అయితే, మంత్రి నారాయణ ఆ ఫైల్ పై సంతకం చేసేందుకు నిరాకరించారు. దాంతో, శ్రీలక్ష్మి ఆ ఫైల్ ను తిరిగి తీసుకెళ్లారు. ఇటీవల కూడా సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపేందుకు శ్రీలక్ష్మి బొకే తీసుకుని వచ్చారు. అయితే, ఆ బొకే మీరే ఉంచుకోండి అన్నట్టుగా చంద్రబాబు వ్యవహరించడం ఓ వీడియోలో కనిపించింది. ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి వైఎస్ కుటుంబానికి సన్నిహితురాలిగా ముద్రపడ్డారు. ఆమె గతంలో జైలుకు కూడా వెళ్లారు.

## ఆరోగ్యశ్రీలో గత ప్రభుత్వ అవకతవకలపై విచారణ జరిపిస్తాం: మంత్రి సత్యకుమార్

తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

* క్యాన్సర్ రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే లక్ష్యం
* మారుమూల గ్రామానికి మెరుగైన ఆరోగ్య సదుపాయాల కల్పన
* ఆసుపత్రులలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధ్యాన్యం
* బాధ్యతలు స్వీకరించాక మీడియాతో మాట్లాడిన మంత్రి సత్యకుమార్



పేదరికం కారణంగా వైద్యానికి దూరమవుతున్న రోగులను ఆదుకోవడానికి తీసుకొచ్చిన 'ఆరోగ్యశ్రీ' పథకంలో భారీగా అవకతవకలు జరిగాయని ఏపీ మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. వైద్య కళాశాలల ఏర్పాటులో అప్పటి ప్రభుత్వం నిబంధనలు పాటించలేదని ఆరోపించారు. దీనిపై శ్వేతపత్రం విడుదల చేస్తామని తెలిపారు. ఈమేరకు ఆదివారం ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సత్యకుమార్.. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ను క్యాన్సర్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పుకొచ్చారు. మారుమూల గ్రామానికి సైతం మెరుగైన వైద్యసేవలు అందిస్తామని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను సరిచేసి, వైద్యంలో రాష్ట్రాన్ని ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతాం. క్యాన్సర్ చికిత్సకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు ఈ మహమ్మారి నివారణ కోసం చర్యలు తీసుకుంటాం. వైద్యారోగ్య శాఖ సిబ్బంది సంక్షేమ, ఆసుపత్రుల్లో మౌలిక వసతుల కల్పన, ఎయిమ్స్ తరహాలో ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యం అందించే ఏర్పాట్లు చేస్తాం' అని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

## నెల రోజుల పాటు పలు రైళ్లు రద్దు.. ఏ రూట్ లోనంటే !



దక్షిణ మధ్య రైల్వే పరిధిలో పలు రైళ్లను నెల రోజుల పాటు రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ప్యాసింజర్, ఎక్స్ ప్రెస్ సహా సూపర్ ఫాస్ట్ రైళ్లను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు చెప్పారు. అయితే, దీనికి కారణం ఏంటనే విషయాన్ని మాత్రం అధికారికంగా వెల్లడించలేదు. కాజీపేట– సిర్పూర్ కాగజ్ నగర్ మధ్య నడిచే రైళ్లను రద్దు చేసినట్లు వివరించారు. ఈ రూట్ లో సిగ్నల్ వ్యవస్థను ఆధునికీకరించే పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రైళ్లను రద్దు చేసినట్లు అధికార వర్గాల సమాచారం. సిగ్నల్ వ్యవస్థ లోపం వల్లే బాలాసోర్ వద్ద మూడు రైళ్లు ఢీకొని ఘోర ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే దేశవ్యాప్తంగా సిగ్నల్ వ్యవస్థను రైల్వే ఆధునికీకరిస్తోంది.రద్దు చేసిన రైళ్లు..

17003 కాజీపేట–కాగజ్‌నగర్ రైలు ఈ నెల 17 నుంచి జులై 6 వరకు

12757/58 కాగజ్ నగర్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 23 నుంచి జులై నెల 6 వరకు

12967 చెన్నై–జైపూర్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 23, 25, 30, జులై 2,7 తేదీల్లో రద్దు

12968 జైపూర్–చెన్నై జైపూర్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 21, 23, 28, 30, జులై 5న రద్దు

12975 మైసూర్–జైపూర్ సూపర్ ఫాస్ట్ ఈ నెల 27, 29, జులై 4, 6 తేదీల్లో రద్దు

12539 యశ్వంత్‌పూర్–లక్నో ఈ నెల 26, జులై 3న రద్దు

12540 లక్నో–యశ్వంత్‌పూర్ ఈ నెల 28, జులై 5 తేదీల్లో రద్దు

12577 భాగమతి–మైసూర్ సూపర్ ఫాస్ట్ ఈ నెల 28న మరియు వచ్చే నెల 5న రద్దు

22619 బిలాస్‌పూర్–త్రివేంద్రం తిరునల్వేలి ఎక్స్‌ప్రెస్ ఈ నెల 25, జులై 2 రద్దు

22620 త్రివేంద్రం–బిలాస్‌పూర్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 23, 30 తేదీల్లో రద్దు

22352 పాటలీపుత్ర–శ్రీమాతా వైష్ణో ఈ నెల 21, 28, జులై 5వ తేదీల్లో రద్దు

## దేశవ్యాప్తంగా ప్రారంభమైన సివిల్స్ ప్రాథమిక పరీక్ష

తెలంగాణవీణ, హైదరాబాద్



హైదరాబాద్: ప్రతిష్ఠాత్మక సివిల్ సర్వీసెస్–2024 ప్రాథమిక పరీక్ష దేశవ్యాప్తంగా ఆదివారం ప్రారంభమైంది. హైదరాబాద్, వరంగల్‌లోని పలు కేంద్రాల వద్ద అభ్యర్థులు బారులుదీరి కనిపించారు. మొత్తం 1,056 ఉద్యోగాలు ఉండగా... ప్రిలిమ్స్‌కు దేశవ్యాప్తంగా 13 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో తెలంగాణ నుంచి 49,883 మంది ఉన్నారు. హైదరాబాద్‌లో 45,153 మందికి 99 పరీక్ష కేంద్రాలను, వరంగల్‌లో 4,730 మందికి 11 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు పేపర్–1, మధ్యాహ్నం 12.30 నుంచి 2.30 గంటల వరకు పేపర్–2 నిర్వహిస్తారు. పరీక్ష ప్రారంభానికి అర గంట ముందుగానే అన్ని కేంద్రాల గేట్లు మూసివేస్తారు. నిరుటి వరకు 10 నిమిషాల ముందు గేట్లు మూసి వేసేవారు. ప్రతి కేంద్రం వద్ద జామర్లు ఏర్పాటు చేశారు.